క్లుప్తంగా

నిధుల మంజూరుపై హర్షం



మంత్రిని సన్మానిస్తున్న డివిజన్ వాసులు

ఖమ్మంఅర్బన్: నగరంలోని 15వ డివిజన్ ప్రజల ఇబ్బందులను గుర్తించి డబుల్ రోడ్డుకు సుడా నిధులు కేటాయించినందుకు మంగళవారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఖమ్మం–వైరా రోడ్డు నుంచి రుద్రమకోట, పుట్టకోట, బొమ్మ కాలేజీ వరకు డబుల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ పనులకోసం మూడున్నర కిలోమీటర్ల వరకు రూ.7.40 కోట్లు మంజూరు చేసినందుకు రుణపడి ఉంటామన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఆంధ్రాబ్యాంక్ కర్షక సేవా సంఘం చైర్మన్ బీరెడ్డి నాగచంద్రారెడ్డి, 14,15 కార్పొరేటర్లు రావూరి కరుణ సైదుబాబు, కూరాకుల వలరాజు, నాయకులు సంక్రాంతి నాగేశ్వరరావు, రావూరి సైదుబాబు, బీరెడ్డి సత్యవర్ధన్ రెడ్డి, కాల్లా సూర్యనారాయణ, మారెడ్డి పుల్లారెడ్డి, బందెల రాంబాబు, శీలం భిక్షం, తాటిక్రింది శ్రీను, తాటిక్రింది వెంకన్న, షేక్ బాబా తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే అభిమానులు

కూసుమంచి: సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య జన్మదిన వేడుకలను మంగళవారం ఈశ్వరమాధారం గ్రామంలో ఎంపీటీసీ మోదుగు వీరభద్రం ఆధ్వర్యాన ఎమ్మెల్యే అభిమానులు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలన



దరఖాస్తులను పరిశీలిస్తున్న అధికారులు

రఘునాథపాలెం: సొంత స్థలం ఉండి ఇల్లులేని పేదల ఇళ్ల నిర్మాణం కోసం గృహలక్ష్మి పథకం ద్వారా స్వీకరించిన దరఖాస్తుల పరిశీలన మండలంలో మంగళవారం కొనసాగింది. మొత్తం 4,500లకు పైగా దరఖాస్తులు రాగా తహసీల్దార్, ఎంపీడీఓల పర్యవేక్షణలో ఆయా గ్రామ పంచాయతీల్లో గ్రామ కార్యదర్శులు విచారణ చేపడుతున్నట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

నేలకొండపల్లి: మండలంలోని నాచేపల్లికి చెందిన యాతాకుల వెంకటేశ్వర్లు(58) మంగళవారం గుండెపోటుతో మృతి చెందాడు. ఒక్కసారిగా అస్వస్థతకు గురైన ఆయనను కుటుంబ సభ్యులు నేలకొండపల్లి ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లేలోగా మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కాగా, ఆయన కుమారుడు కాంగ్రెస్ నాయకుడైన యాతాకుల శ్రీనాథ్‌ను సర్పంచ్ మండడి రాజేశ్‌తో పాటు పార్టీ నాయకులు పరామర్శించారు.

బోరు ప్రారంభం



బోరును ప్రారంభిస్తున్న నాయకులు

రఘునాథపాలెం: మండలంలోని కామంచికల్ పంచాయతీ పరిధిలోని పాటివారిగూడెం గ్రామ శ్మశానవాటిలో ఇటీవల గ్రామ ప్రజల అభ్యర్థన మేరకు ఏర్పాటు చేసిన బోరును మంగళవారం సర్పంచ్ మేదరమెట్ల వెంకటరమణ ప్రారంభించారు. సర్పంచ్ భర్త మేదరమెట్ల సుభాష్ జ్ఞాపకార్థం శ్మశానవాటిలో బోరుతో పాటు పాత బావిని పూడ్చించి మట్టి రోడ్డు వేయించినట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మేదరమెట్ల శ్రీనివాసరెడ్డి, యాదాల లింగయ్య, ఉపసర్పంచ్ బొప్పి ప్రభాకర్, వార్డు సభ్యుడు పిండిగ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబి
వినోద	జైలర్
సాయిరాం	జైలర్
ఆదిత్య	బ్రో
శ్రీనివాస	భోళాశంకర్
సుందర్	ఉస్తాద్

– ఖమ్మంగాంధీచౌక్



మహాత్మా జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థుల ప్రదర్శన



జాతీయ జెండాతో మహిళ



వివిధ వేషధారణల్లో చిన్నారులు



మురిసిన మువ్వన్నెల జెండా



ఖమ్మంరూరల్: వైఎస్సార్‌టీపీ కార్యాలయంలో...



ఖమ్మంక్రైం: శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ ఉన్నత పాఠశాలలో జాతీయ పతాకానికి వందనం చేస్తున్న సీపీ సతీమణి హృదయ మీనన్, సీపీ



ఖమ్మంమయూరిసెంటర్: కేఎంసీ కార్యాలయంలో వేడుకలో పాల్గొన్న మేయర్, కమిషనర్, కార్పొరేటర్లు, అధికారులు



ఖమ్మం మయూరిసెంటర్ : పొంగులేటి క్యాంపు కార్యాలయంలో.. జెండాకు సెల్యూట్ చేస్తున్న నాయకులు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రైవేట్, క్యాంపు, పార్టీ కార్యాలయాలు, విద్యాసంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్యం కోసం పోరాడిన అమర వీరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం మహనీయులకు నివాళులర్పించాక స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు స్వాతంత్ర్యం సాధించుకున్న విధానం, నాటి నుంచి దేశం సాధించిన ప్రగతిపై ప్రసంగించారు. అంతేకాకుండా ఆగస్టు 15ను పురస్కరించుకొని పలు విద్యాసంస్థల్లో క్రీడా పోటీలు, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించిన విజేతలకు బహుమతులు అందజేశారు.

– సాక్షి నెట్‌వర్క్



23వ డివిజన్‌లోని కమ్యూనిటీ హాల్ వద్ద జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ షేక్ మక్బూల్



ఖమ్మంఅర్బన్: బొమ్మ కాలేజీలో జెండా ఎగుర వేస్తున్న చైర్మన్ రాజేశ్వరరావు



ఖమ్మంఅర్బన్: అఖిలభారత బంజారా భవనంలో.. సెల్యూట్ చేస్తున్న నాయకులు



కూసుమంచి: క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఎగుర వేస్తున్న ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి



ఖమ్మం స్పోర్ట్స్: సర్దార్ పటేల్ స్టేడియంలో.. సెల్యూట్ చేస్తున్న డీవైఎస్‌ఓ టి.సునీల్‌కుమార్‌రెడ్డి



ఖమ్మంవ్యవసాయం: వ్యవసాయ మార్కెట్‌లో.. చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత, తదితరులు



ఖమ్మం సహకారనగర్: ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే(టీజేఎఫ్) నాయకులు

మాజీ సైనికులకు సన్మానం



సన్మానిస్తున్న అన్నం శ్రీనివాసరావు

ఖమ్మంఅర్బన్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం నగరంలోఇన అన్నం ఆశ్రమంలో మాజీ సైనికులను ఘనంగా సన్మానించారు. ఆశ్రమంలో అభాగ్యులకు అన్నదానం చేశాక మాజీ సైనికులు అరుణ్, హనుమంతురావు, సతీష్, కృష్ణ, శ్రీహరి, జయప్రకాష్ తదితరులను సన్మానించినట్లు ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త కడివెండి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో..



రిటైర్డు ఆర్మీ జవాన్లను సన్మానిస్తున్న డీఎం

ఖమ్మం మామిళ్లగూడెం: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఖమ్మం ఆర్టీసీ డిపోలో రిటైర్డు ఆర్మీ జవాన్‌లుపీవీఎస్ఆర్‌కే ప్రసాద్, రోశయ్యలకు ఖమ్మం డీఎం శ్రీనివాస్ ఆధ్వర్యాన ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సీఐ రామయ్య, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.



ఖమ్మంసహకారనగర్: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో..



ఖమ్మంమయూరిసెంటర్: మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ క్యాంపు కార్యాలయంలో..



తిరుమలాయపాలెం: తహసీల్‌లో జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ రాంప్రసాద్



ఖమ్మం సహకారనగర్: ప్రెస్‌క్లబ్‌లో టీయూడబ్ల్యూజే(ఐజేయూ) నాయకులు



ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్ కార్యాలయంలో..



ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ విశ్రాంత ఉద్యోగుల భవనంలో..



ఖమ్మం మామిళ్లగూడెం: గాంధీచౌక్‌లోని గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాటికాపరుల జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి బాలు

బచ్చోడును మండల కేంద్రంగా చేయాలి



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్తులు

తిరుమలాయపాలెం: బచ్చోడును మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. పరిపాలన సౌలభ్యం కోసం బచ్చోడు మండల ఏర్పాటుకు 18 గ్రామ పంచాయతీలు, 8 మంది ఎంపీటీసీల తీర్మానాలను బచ్చోడు మండల కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన

ఖమ్మంరూరల్: మండలంలోని రాజీవ్‌గృహకల్పలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బెల్లం ఉమా, జెడ్పీటీసీ ఎ.వరప్రసాద్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బెల్లం వేణు తదితరులు పాల్గొన్నారు.

బియ్యం వితరణ

రఘునాథపాలెం: మండలంలోని వీవీపాలెంకు చెందిన ఎ.రాములు అనే వ్యక్తి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఈమేరకు మృతుడి కుటుంబాన్ని కాంగ్రెస్ నాయకులు పరామర్శించి తమవంతుగా అరక్వింటా బియ్యం వితరణ చేశారు. బానోత్ కిషోర్, పోతగాని నాగరాజు, కిలారు వెంకటరమణ, మూడు శంకర్, యరగర్ల నాగరాజు, సత్యనారాయణ పాల్గొన్నారు.

నైతిక విలువలతో పాలన అందించాలి

ఖమ్మంమయూరిసెంటర్: రాజ్యాంగ బద్ధమైన ప్రభుత్వ పాలకులు నైతిక విలువలతో కూడిన పరిపాలన అందించాలని ప్రముఖ న్యాయవాది, ఐలు రాష్ట్ర నాయకులు కొల్లి సత్యనారాయణ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా టీపీఆర్‌పీఏ–బీవీకే–జేవీవీ సంయుక్త ఆధ్వర్యాన స్థానిక మంచికంటి హాల్‌లో మంగళవారం నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీవీకే కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, పొన్నం వెంకటేశ్వరరావు, సీపీఎం నాయకులు రవిమారుత్, కళ్యాణం నాగేశ్వరరావు, వై.శ్రీనివాసరావు, గోపీచందర్, శివన్నారాయణ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల వేతనాలు పెంచాలి

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నో ఏళ్లుగా ప్రజలకు దగ్గరగా వారి ఆరోగ్య సమస్యలపై పని చేస్తున్న ఆశా వర్కర్లకు పారితోషికం రూ.18 వేలకు పెంచి అమలు చేయాలని, వారికి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తుమ్మ విష్ణు వర్ధన్, కళ్యాణం వెంకటేశ్వరరావులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మంచికంటి హాల్‌లో జె.మంగమ్మ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. రిజిస్టర్లు రాయడం, సర్వేలు చేయడం, ఆన్‌లైన్ పని, బీపీ, షుగర్, థైరాయిడ్ తదితర ఆరోగ్య సమస్యలను గుర్తించి బాధితులను ఆస్పత్రులకు తీసుకెళ్లడం, ప్రభుత్వం మందులను ప్రజలకు అందించడంలో కీలకంగా వ్యవహరిస్తున్నారన్నారు. కరోనా కాలంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. ఇంత చేస్తున్నా.. వారికి రూ.9,500లు వేతనం మాత్రమే చెల్లించడం సరికాదని, ఆశాలకు వేతనం పెంచడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి బి.అమల, నాయకులు రామారావు, సరోజినీ, అనురాధ, సాయి, జ్యోతి, రమణ,రాణి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఇంజనీరింగ్ విద్యకు ఆర్థిక సాయం



నగదు అందిస్తున్న క్లబ్ ప్రతినిధులు

ఖమ్మంగాంధీచౌక్: ఇంజనీరింగ్ (జేఈఈ మెయిన్స్) విద్యలో సీటు సాధించి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నగరానికి చెందిన సాయి కార్తీక్‌కు లయన్స్ క్లబ్ ఆఫ్ ఖమ్మం ఆర్థిక సాయం అందించింది. మంగళవారం ఖమ్మం చాంబర్ ఆఫ్ కామర్స్‌లో లయన్స్ క్లబ్ ప్రతినిధులు రూ. 58,500లు సాయి కార్తీక్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తల్లపురెడ్డి కృష్ణారెడ్డి, కార్యదర్శి వేముల హనుమంతరావు, కోశాధికారి గడపూడి జనార్దన్‌రావు, చావా యాదయ్య, కలవకుంట్ల గోపాల్‌రావు, పాయల నాగేశ్వరరావు, మేకా దుర్గా నాగేశ్వరరావు, మల్లెల అప్పారావు, షేరి శ్రీనివాస్‌రెడ్డి, వీవీ సుబ్బారావు, గీతా వెంకన్న, కాళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు..

నేలకొండపల్లి: మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పలు కుటుంబాలను టీపీసీసీ అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాసరెడ్డి పరామర్శించి, ఆర్థిక సాయం అందించారు. నాచేపల్లిలో మంగళవారం మృతి చెందిన వెంకటేశ్వర్లు, పైనంపల్లిలో పరమయ్య మృతదేహాలను సందర్శించి కుటుంబ సభ్యులకు రూ.5 వేల చొప్పున మొత్తం రూ.10 వేలు అందజేశారు. ఆయన వెంట పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

టేకులపల్లి యూత్ ఆధ్వర్యాన రక్తదానం



రక్తదాతకు పండ్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్, హెచ్ఎం

ఖమ్మంఅర్బన్: నగరంలోని 7వ డివిజన్ టేకులపల్లిలో గ్రామ యూత్ ఆధ్వర్యాన తలసేమియా చిన్నారుల కోసం పాఠశాలలో మంగళవారం రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ ప్రారంభించగా.. 70 మంది వరకు రక్తదానం చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న చిన్నారులకు ఉపయోగ పడే విధంగా తలసేమియా చిన్నారుల కోసం స్వాతంత్ర్య దినోత్సవం రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం వెంకటరమణ, చిలకల వెంకటనర్సయ్య యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పుంజుకున్న మద్యం టెండర్లు..


15 దుకాణాలకు 341 టెండర్లు దాఖలు

నేలకొండపల్లి: తెలంగాణ ప్రభుత్వం మద్యం టెండర్ల ప్రక్రియ వేగం పుంజుకుంది. జిల్లాలో ఖమ్మం సర్కిల్ తరువాత నేలకొండపల్లి ఎక్సైజ్ సర్కిల్‌లో అధికంగా టెండర్లు దాఖలు చేశారు. మంగళవారం ఖమ్మం–1 సర్కిల్‌లో(24 దుకాణాలకు) 553, ఖమ్మం–2(19 దుకాణాలకు) 356 టెండర్లు వేయగా.. నేలకొండపల్లి సర్కిల్‌లో మొత్తం 15 దుకాణాలకు 341 టెండర్ల వేశారు.

ఆశాజనకంగా..

జిల్లా వ్యాప్తంగా దుకాణాల వారీగా పరిశీలిస్తే నేలకొండపల్లి సర్కిల్ టెండర్ల ప్రక్రియ ఆశాజనకంగా ఉంది. టెండర్ల ప్రక్రియలో మొదట్లో ఆశించిన స్థాయిలో దరఖాస్తులు రాకపోవటంతో ఎక్సైజ్ శాఖ ఇబ్బంది పడింది. ఎట్టకేలకు ఈ నెల 14వ తేదీ నాటికి ఆశించిన స్థాయిలో ఉండడంతో ఎక్సైజ్ అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. నేలకొండపల్లి సర్కిల్‌లోని ముదిగొండ మండలం 4 దుకాణాలు, నేలకొండపల్లి మండలంలోని 5 దుకాణాలు, కూసుమంచి మండలంలోని 6 దుకాణాలకు టెండర్లను స్వీకరిస్తున్నారు. నేలకొండపల్లి సర్కిల్ లో ముదిగొండ–1 దుకాణానికి 21 టెండర్లు, ముదిగొండ–2కు 19, ముదిగొండ–3కు 11, వల్లభికు 57 టెండర్లు దాఖలు చేశారు. నేలకొండపల్లి–1కు 22, నేలకొండపల్లి–2కు 18, నేలకొండపల్లి–3కు 32, చెరువుమాధారంకు 13, కూసుమంచి–1కు 17, కూసుమంచి–2కు 19, కూసుమంచి–3కు 16, పాలేరుకు 41, జీళ్లచెరువుకు 11, నాయకన్‌గూడెంకు 13 టెండర్లు మొత్తం 15 దుకాణాలకు 341 టెండర్లు వేశారు. సర్కిల్‌లో ఇప్పటి వరకు ముదిగొండ–3, జీళ్లచెరువుకు తక్కువ రాగా అత్యధికంగా ముదిగొండ మండలంలోని వల్లభి దుకాణానికి 57 టెండర్లు వచ్చాయి.

స్పందన బాగుంది..



ఈ ఏడు నేలకొండపల్లి సర్కిల్‌లో మద్యం టెండర్ల ప్రక్రియకు స్పందన బాగానే ఉంది. ఇప్పటి వరకు వచ్చిన దాఖలను చూస్తే గత ఏడాది కంటే ఈ ఏడు టెండర్లు అధికంగా వచ్చే అవకాశం ఉంది. సర్కిల్ పరిధిలో మొత్తం 15 దుకాణాలకు గాను 341 టెండర్లు దాఖలు చేశారు.

– కె.పోశెట్టి, ఎక్సైజ్ సీఐ, నేలకొండపల్లి